వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



వీరబల్లి మండలం మట్లి లో
ప్రచారం చేస్తున్న ప్రసాదబాబు

# నాణ్యత లేని రహదారి

- కోట్ల రూపాయలతోపనులు
- పట్టించుకోని ఆర్అండ్బి అధికారులు
- దెబ్బతిన్న కల్వర్టుపైనే రహదారి
- పూడిపోతున్న డ్రైనేజీ కాలువలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



## తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబు నాయుడికి అధికారం కడదాం



లక్కిరెడ్డిపల్లె,మే 03,ప్రభాతవార్త:
తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేయాలని రాయచోటి తిరిగి సంపార్టీ అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం మండలంలోని పాలెం గొల్లపల్లి మామిడి గారి పల్లి చిన్నపోతులపల్లి గొలపల్లి బురుజు పల్లి కోనంపేట పంచాయతీలోని కాలనీ పుటుకార వాళ్లపల్లి బి ఎర్రగుడి పంచాయతీలోని చెంచర్లపల్లి కాపుపల్లి బిప నాగిరెడ్డిపల్లి నల్లగుట్టపల్లి హరిజనవాడ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మహిళలు ఓటర్లు పెద్ద ఎత్తున గజబడత స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రగుడి పాలెం కోనంపేట గ్రామాలలో ఏడాది నుంచి త్రాగునీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని ఆయన ధ్వజమెత్తారు తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే వెలుగులు ప్రాజెక్టు నుంచి పాలెం బి ఎర్రగుడి కోలంపేట గ్రామాలకు కాలం ద్వారా త్రాగునీటి అందించి కొళాయిలు ఏర్పాటు చేస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారుఅంతేకాకుండా పాలెం ఎర్రగుడి గ్రామాలకు రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని ఈ గ్రామాలకు రోడ్లు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి నవీన్ కుమార్ రెడ్డి శివారెడ్డి రామాంజనేయరెడ్డి మాజీ ఎంపీటీసీ మదనమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ సంక్షేమ పథకాలతోనే పేదల జీవితాలలో వెలుగులు నిండాయి

- 6 నియోజకవర్గాలకు 3 జిల్లాలు ఎలా సాధ్యం బాబూ..?
- చెప్పుకునే అభివృద్ధి, సంక్షేమం లేకనే వ్యక్తిగత, పసలేని ఆరోపణలు చేయడం దారుణం
- భూఅక్రమార్కులున్నదెక్కడో అందరికీ తెలుసు
- కృష్ణా జలాలతో ప్రతి చెరువును నింపేది తామే..
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



చిన్నమండెం, మే 3(ప్రభాతవార్త):
జగన్ సంక్షేమ పథకాలతోనే పేదల జీవితాలలో వెలుగులు నిండాయని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. చిన్నమండెంలోని చాకిబండలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాధరెడ్డి, మాజీ జడ్పీటీసీ కుటుంబసభ్యులు కంచంరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సాయిపీర్, వెంకట్రామిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, షకీల్ తదితర నాయకులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ గురువారం రాయచోటిలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో తాను 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయాలలో ఫలానా మంచి పనులు చేశాము.. ఇప్పుడు ఈ పనులు చేయబోతామని చంద్రబాబు చెప్పకుండా వ్యక్తిగత, పసలేని విమర్శలు, బురద జల్లడం ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే ప్రసంగాలు చేయడం సరైంది కాదన్నారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో రాయచోటి ప్రాంతానికి చెప్పుకునే శాశ్వత అభివృద్ధి పథకం ఒక్కటైనా ఉందా అని ప్రశ్నించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, 108, 104 పథకాలతో పాటు ఈ ప్రాంతంలో వెలిగల్లు, ఝరికోన, శ్రీనివాసపురం రిజర్వాయర్లను నిర్మించారన్నారు. జగన్ పాలనలో సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ, అమ్మ ఒడి తదితర పథకాలు గుర్తుకు వస్తాయన్నారు.

6 నియోజకవర్గాలుంటే 3 జిల్లా కేంద్రాలు ఎలా చేస్తారు బాబు...?: అన్నమయ్య జిల్లాలో 6 నియోజకవర్గాలుంటే 3 జిల్లా కేంద్రాలు ఎలా చేస్తారని చంద్రబాబును శ్రీకాంత్‌రెడ్డి ప్రశ్నించారు. చంద్రబాబు ఓట్ల కోసం ఏ ప్రాంతానికి వెళ్లితే ఆ ప్రాంతాన్ని జిల్లా కేంద్రం చేస్తానంటూ ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు.

జగన్ సంక్షేమ పథకాలతో పేదరికం తగ్గింది: జగన్ సంక్షేమ పథకాలతో పేదరికం తగ్గిందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా, విలేజ్‌క్లినిక్‌లకు శాశ్వత భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. చంద్రబాబు తన ఎన్నికల ప్రచారాలలో అభివృద్ధి లేదు.. సంక్షేమం లేదని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా కరోనా విపత్కర పరిస్థితులు ఎదురైనా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని నిలుపుదల చేయకుండా, సంక్షేమ క్యాలెండర్‌ను పెట్టి చెప్పినదాని కన్న మిన్నగా, ముందుగా అందించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు.

ఎన్నికల హామీలను నెరవేర్చిన చరిత్ర జగన్‌ది: ఎన్నికల హామీలను నెరవేర్చిన చరిత్ర జగన్‌దేనన్నారు. చంద్రబాబు గత ఎన్నికల సమయంలో 650కు పైగా హామీలిచ్చి ఏ ఒక్క హామీని నెరవేర్చక ప్రజలను మోసగించారన్నారు. రైతు రుణాలు, డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని చంద్రబాబు అప్పట్లో హామీలు ఇచ్చి నెరవేర్చక మహిళలు, అన్ని వర్గాల ప్రజలను మోసగించారన్నారు ఇప్పుడు ఎన్నికలలో కూడా రూ.3 లక్షల కోట్లకు పైఆ హామీలిచ్చారని, వాటిని ఎలా అమలు చేస్తారో వివరంగా చంద్రబాబు చెప్పడం లేదన్నారు. అసాధ్యమైన హామీలతో చంద్రబాబు ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. జగన్ ఏదైనా మాట ఇస్తే తప్పక నెరవేరుస్తారన్న నమ్మకం ప్రజల్లో బలంగా ఉందన్నారు. 15 ఏళ్లుగా రాయచోటికి కాపలాదారుడుగా ఉంటున్నా.. ఏ తప్పూ చేయను.. చేయబోను.. : తాను రాజకీయాలలో ఏ తప్పూ చేయను, చేయబోనని శ్రీకాంత్‌రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. భూముల విషయాలలో తాను అన్యాయాలకు పాల్పడినానని టీడీపీ చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. భూములుక సంబంధించి ప్రభుత్వ కార్యాలయాలలోని నోటీసు బోర్డులలో కూడా వివరాలను ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకున్నామన్నారు. దీంతో టీడీపీ వారివే అక్రమాలు బయటపడ్డాయని ఆయన గుర్తు చేశారు. 15 ఏళ్లుగా రాయచోటికి కాపలాదారుడుగా ఉంటున్నానన్నారు. తనపై బురదజల్లుతున్నారన్నారు. భూఆక్రమణలు, అన్యాయాలు, రౌడీయిజాలు, దౌర్జన్యాలు ఎవరు చేస్తారో ప్రజలకు బాగా తెలుసన్నారు. నియోజకవర్గం బాగా అభివృద్ధి చెందింది కాబట్టే శ్రీకాంత్‌రెడ్డిని గెలిపించాలని దేవుడే చంద్రబాబు నోట పలికించారన్నారు. తమపై ఆరోపణలను నిరూపించే ధైర్యం వాళ్లకు లేదన్నారు. మీ చిట్టా విప్పితే తలెత్తుకోలేరన్నారు. రింగ్‌రోడ్డును అలైన్‌మెంట్ చేయడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. చుక్కల భూములు, 20 సంవత్సరాల అనుభవం ఉన్న డీకేటీ పట్టాలకు రెగ్యులర్ చేయడం వల్ల పేదలకు ఎంతో మేలు జరిగిందన్నారు. సొంత డబ్బులు రూ.30 లక్షలు ఖర్చు పెట్టి ఆనందయ్య మందును ఇంటింటికీ పంపిణీ చేయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రూ.2300 కోట్ల నిధులు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రాయచోటి నియోజకవర్గానికి అందడం ఒక రికార్డు: ఒక రాయచోటి నియోజకవర్గానికే రూ.2300 కోట్ల నిధులు వివిధ సంక్షేమ పథకాల ద్వారా అందడం ఒక రికార్డుగా పేర్కొన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చారని, నియోజకవర్గంలో 20 వేల పక్కా గృహాలు మంజూరు అయ్యాయన్నారు.93 జగనన్న కాలనీలు నిర్మితమవుచున్నాయన్నారు.మీ బిడ్డను మరోసారి దీవించండి: ఈ ప్రాంత రూపురేఖలు మార్చడానికి మీ బిడ్డ అయిన నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగాను, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిని ఆదరించి ఆశీర్వదించాలని శ్రీకాంత్‌రెడ్డి అభ్యర్థించారు. గతంలో కంటే అత్యధిక మెజార్టీ వస్తుందని శ్రీకాంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## సార్వత్రిక ఎన్నికల్లో కిరణ్‌కు బుద్ధి చెప్పండి

### రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



మదనపల్లె, మే 3 ప్రభాతవార్త :
సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట ఎంపిగా పోటీ చేస్తున్న మాజీ ముఖ్యమంత్రికిరణ్‌కుమార్‌రెడ్డికి బుద్ధి చెప్పాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం బెంగుళూరు రోడ్డులోని రెడ్డిసంఘం కార్యాలయంలో ఆసంఘం అధ్యక్షులు డాక్టర్ అనీల్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన రెడ్డిసంఘం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజనకు కారకుడైన కిరణ్‌కుమార్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో బుద్ధిచెప్పి వైకాపాను ఆదరించాలన్నారు. అంతేకాకుండా వైఎస్ఆర్ కుటుంబానికి వెన్నుపోటు పొడిచి కేంద్ర నాయకులతో కుమ్మకై ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఆయన జైలులో పెట్టించడం జరిగిందన్నారు. దొడ్డిదారిన ముఖ్యమంత్రి అయిన ఆయన రాయలసీమకు చేసింది శూన్యం అన్నారు. పదేళ్ళుగా ఎంపి మిథున్‌రెడ్డి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ముఖ్యంగా మదనపల్లెలో బిటి కళాశాలను యూనివర్శిటి, తిరుపతి-మదనపల్లె నాలుగులైన్ల రోడ్లు, మదనపల్లె-మొలకలచెరువు డబుల్‌రోడ్డు నిర్మాణం, మెడికల్ కళాశాల, కేంద్రీయ విద్యానిలయం, హంద్రీ-నీవా కాలువ వెడల్పు, ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. మోసపూరిత హామీలతో ఎన్నికల ప్రచారానికి వస్తున్న టిడిపికి బుద్ధి చెప్పాలన్నారు. ఈఎన్నికల్లో ఎంపిగా మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా నిస్సార్‌అహ్మద్‌లను గెలిపించాలని రెడ్డిసంఘం నాయకులను కోరారు. తొలుత ఆయనకు మార్కెట్‌యార్డు ఛైర్మెన్ తట్టి శ్రీనివాసులురెడ్డి, రెడ్డిసంఘం అధ్యక్షులు డాక్టర్ అనీల్‌కుమార్‌రెడ్డి పైనాపిల్ పండ్ల గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి, వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యేతిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, రెడ్డిసంఘం మాజీ అధ్యక్షులు కనుగొండ మద్దిరెడ్డి, నాయకులు బాలగంగాదర్‌రెడ్డి, వి.కిరణ్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సాయిశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరనున్న మాజీ ఎమ్మెల్యే కమలమ్మ



బద్వేలు , మే 3 ప్రభాతవార్త :
మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకురాలు పి.ఎం.కమలమ్మ కాంగ్రెస్‌నువీడి టీడీపీ చేరనున్నట్లు కూటమి నేతలు తెలిపారు. గురువారం కడప పర్యటనకు వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును టీడీపీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితేష్‌ల ఆధ్వర్యంలో కమ్మలమ్మ కుటుంబసభ్యులు చంద్రబాబును కలిశారు. ఆయనతో చర్చలు జరిపినట్లు సమాచారం. నేడో, రేపోకమలమ్మ తన అనుచరవర్గంతో టీడీపీలో చేరనుండగా ఈమెతో పాటు పలు కుటుంబాల వారుటీడీపీలో చేరనున్నట్లు సమాచారం. కమలమ్మ టీడీపీలో చేరనుండడంతో వైసీపీ వారికి ఇబ్బందిపెరిగే అవకాశం ఉంది. వరుస వలసలతో ముందుకెళుతున్న టీడీపీకి కమలమ్మ చేరిక కలిసొచ్చే అంశమని చెప్పవచ్చు.

## చంద్రబాబు కపట మాటలను నమ్మొద్దు

### - సీఎం జగన్ చేసిన అభివృద్ధిని చూసి ఓటెయ్యండి- ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా







కడప కార్పొరేషన్, మే 3, ప్రభాతవార్త:
అధికారం కోసం తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు కపట మాటలను మాట్లాడుతున్నారని ఎవరూ నమ్మకండని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా ప్రజలకు తెలిపారు. అభివృద్ధి అంటేనే జగన్ పరిపాలనని వైకాపా పాలనలో అభివృద్ధి చేసి ఉంటేనే మరోసారి ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను అభ్యర్థించారు. 3, 2 డివిజన్ కార్పొరేటర్లు సుదర్శన్‌రెడ్డి, సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వరదా కాలనీ, ఉక్కాయపల్లెలో ప్రతి ఒక్కరిని పలకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాబోయేది మళ్లీ జగన్ ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరి సమస్యలకు పరిష్కార మార్గం చూపుతామని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా అవినాష్‌ను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ నేత షేక్ ఆరీఫుల్లా అనుచరులతో కలిసి వైసీపీలో చేరారు. అవినాష్‌రెడ్డి, అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు, మైనార్టీ నేత నజీర్ అహ్మద్‌లు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జగన్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదుకుందని అంజాద్‌బాషా కొనియాడారు. 2014లో అధికారంలోకి వచ్చిన తెదేపా ఏ ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శించారు. అన్ని పార్టీలు కలిసి వచ్చినా వచ్చే ఎన్నికల్లో వైకాపా గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పులి సునీల్‌కుమార్, డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, కార్పొరేటర్లు సుబ్బారెడ్డి, వైకాపా నాయకులు సుదర్శన్‌రెడ్డి, గోపాలకృష్ణ, కొలా కొండయ్య, రామ్మోహన్‌రెడ్డి, జైచంద్రారెడ్డి, మునిశేఖర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, సిందే రవిచంద్రరావు, అర్జున్, నాగరాజు, జాషువా, సంపత్, వినోద్‌కుమార్, సుబ్బారెడ్డి, పస్తం అంజి, మనోజ్‌కుమార్, సంపత్, షఫీ, మహిళా నాయకురాలు తెలుగు పులి వెంకట సుబ్బమ్మ, నారాయణమ్మ, రాజేవ్వరి, విజయకుమారి, కృష్ణవేణి, చైతల్య, సునీత, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించండి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి



పీలేరు, ప్రభాతవార్తః
రాజంపేట పార్లమెంటు పరిధిలో తెదేపా, జనసేన,బీజేపీ కూటమిలో అసెంబ్లీకి పోటీ చేస్తున్న తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థులను రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి తనను సైతం అత్యధిక మెజారిటీలతో గెలిపించాలని రాజంపేట పార్లమెంటు బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పీలేరు నియోజకవర్గ పరిధిలోని కలకడ మండలం పాపిరెడ్డిగారిపల్లె వాస్తవ్యులు సీనియర్ రాజకీయనాయకులు, వంగిమళ్ల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో 500 కుటుంబాలను పార్టీలోకి ఆహ్వానించి తెలుగుదేశం బీజేపీఅభ్యర్థులను గెలిపించాలని వారిని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా కలికిరి మండలంలో తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డితో కలిసి రాజకీయ సమావేశాన్ని ఏర్పాటుచేసి ఆసమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పేద ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పిచేస్తున్న వైఎస్సార్‌పార్టీని ఘోరంగా ఓడించాలని, దేశంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీలకు సైతం అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రపంచంలోనే భారతదేశాన్ని మొట్టమొదటి స్థానంలో నిలిపిన ప్రధానమంత్రి మోదీ ఆశయాలకు అనుగుణంగా పనిచేసేందుకు మరోసారి ఎమ్మెల్యే , ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని

ఆయన కోరారు. ఈసమావేశంలో మాజీ మండలాధ్యక్షులు నల్లారి ఆనందరెడ్డి, మాజీ సర్పంచి లక్ష్మీకరరెడ్డి, సర్పంచి ప్రతాప్‌రెడ్డి,ప్రముఖ కవి వేంపల్లె అబ్దుల్ ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఇసుక, లిక్కర్, గంజాయి మాఫియా

### పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల

చాపాడు, మే 03, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుండి బిజెపి, తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మధ్య ముక్కోనపు ప్రేమ కథ నడుస్తోందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. ప్రచారకార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు మండల కేంద్రమైన చాపాడు బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. ఈ సంధర్భంగా గత పది సంవత్సరాల కాలంలో ఆంధ్రకు ఒక రాజధాని లేదు, అభివృద్ధి లేదు, యువతకు ఉద్యోగాలులేక వలసలు వెళ్లడంతో యువత లేని రాష్ట్రంగా మారిందన్నారు. రాజధాని, పోలవరం, కడప ఉక్కు ఫ్యాక్టరీ కలగానే మిగిలాయన్నారు. జగన్, చంద్రబాబులు బిజెపితో పొత్తు స్వప్రయోజనాల కోసమేనని విమర్శించారు. జగన్‌పాలనలో రైతులకు పండించిన పంటకు మద్దతు ధర లేదని, పంట నష్టపరిహారం లేక అప్పుల పాటు ఆత్మహత్యలు పెరిగాయన్నారు. మద్యం ప్రియులు నాసిరకం మందుతో ఆనారోగ్యానికి గురవుతున్నారు అన్నారు. చిన్నాన్నవివేకానందారెడ్డి హత్య కేసులో న్యాయం కోసం ఎన్ని పోరాటాలు చేసిన ఫలితం లేకుండా పోతుందన్నారు. రాష్ట్రంలో ఇసుక, లిక్కర్, గంజాయి, మాఫియా హెచ్చుమీ రాయన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు కాంగ్రెస్ పార్టీఇంచార్జ్ గుండ్లకుంట శ్రీరాములు, చాపాటి రామ సుధాకర్ రెడ్డి, పల్లవోలు రమణ, పలువురు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి

### టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి

మదనపల్లె, మే 3 ప్రభాతవార్త :
తంబళ్ళపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు ఒక్కసారి అవకాశం ఉస్తే నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానంటూ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి ప్రజలను అభ్యర్తిస్తున్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని పిటిఎం మండలంలో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమపథకాల గురించి కరపత్రాల ద్వారా ఇంటింటా పంపిణీ చేశారు. అనంతరం రంగసముద్రం, పిటిఎంలో జరిగిన రోడ్డుషోలో పాల్గొని మాట్లాడారు. ఈ ఎన్నికల్లో వైకాపా అరాచక ప్రభుత్వాన్ని సాగనంపి తెలుగుదేశం పార్టీని ఆదరించాలన్నారు. ముఖ్యంగా తంబళ్లపల్లె వైకాపా పాలనలోప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిపొందితే నియోజకవర్గంలో వలసలు నివారించి నిరుద్యోగ యువతకు ఉపాధి పనులు కల్పించడం జరుగుతుందన్నారు. పరిశ్రమలు తెప్పించి కరువుగడ్డను ఉపాధి గడ్డగా మార్చుతానన్నారు. టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. దాసరిపల్లె జయచంద్రారెడ్డి చేపడుతున్న ఎన్నికల ప్రచారానికి నియోజకవర్గంలో విశేష స్పందన లభిస్తోంది. ఆయనతో పాటు సతీమణి కల్పనా జయచంద్రారెడ్డి కూడా భర్త గెలుపుకోసం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.



## సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య



మదనపల్లెక్రైం, మే 3 ప్రభాతవార్త :
సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్న సంఘటన మదనపల్లె రూరల్ మండలంలో జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలిలావున్నాయి. మదనపల్లె రూరల్ మండలం వేంపల్లికు చెందిన సతీష్(40) బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. గురువారం బెంగులూరు నుంచి వేంపల్లికి వచ్చిన సతీష్ తాను ఉంటున్న ఇంటిలోనే ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. భార్య విడిపోయి విడాకులు తీసుకోవడం, తల్లిదండ్రులు వృద్దాప్యంలో ఉండడంతో ఒంటరి జీవితంపై విరక్తి చెంది సతీష్ ఆత్మహత్య చేసుకొన్నట్లు తెలుస్తోంది.

## మిట్స్‌లో రక్తదాన శిబిరం



కురబలకోట, మే 3 ప్రభాతవార్త :
కురబలకోట మండలం అంగళ్ళుకు సమీపాన ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రాయచోటి వారి ఆధ్వర్యంలో శ్రీదీప బ్లడ్‌సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు రక్తదానం చేశారు. రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత, అవసరమని, రక్తదానం అనేది ఒకరి ప్రాణాలను రక్షించడంలో సహాయపడే గొప్పదానమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. రక్తదానం చేసేందుకు అర్హుల్లో ఏ కొద్దిమంది మాత్రమే ఉంటారన్నారు. రక్తదానం చేస్తే ఆరోగ్యంలో ఏమైనా సమస్యలు వస్తాయన్న అపోహాలు మాని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని సూచించారు. ఈ శిబిరంలో 130మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలనో ప్రిన్సిపాల్ యువరాజ్, శివశంకర్‌రెడ్డి, శ్రీ దీప బ్లడ్‌సెంటర్ డార్టర్ చెన్నయ్య, డాక్టర్ సాయి, మెడికల్ ఆఫీసర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదిత్య కళాశాలలో స్మార్ట్ బైక్ తయారి



మదనపల్లె, మే 3 ప్రభాతవార్త :
పట్టణ సమీపంలోని పుంగనూరురోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థులు అధునాతన టెక్నాలజీని ఉపయోగించి స్మార్ట్ బైక్‌ను తయారు చేశారు. కళాశాలలో బిటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న బి.లేపాక్షి, పి.నాగేశ్వర్‌రెడ్డి, ఎం.సాయికుమార్‌రెడ్డి, ఎం.శ్రీకాంత్, కె.రాఘవేంద్రలు కలసి ఈ స్మార్ట్ బైక్‌ను తయారు చేశారు. ప్రాజెక్టు గైడ్ ప్రవీన్ సహకారంతో తయారు చేశారు. ఈ సందర్భంగా త్రిబుల్‌ఈ హెచ్ఓడి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అదునాతన టెక్నాలజీతో బైక్‌ను తయారు చేయడం జరిగిందన్నారు. డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు, అధ్యాపకబృందం మాట్లాడుతూ విద్యార్థులు మరిన్ని రంగాల్లో రాణించాలన్నారు.

## కలిచెర్లవర్గీయులు బిజేపీలోచేరిక

పెద్దమండ్యం మే 3 ప్రభాతవార్త
మండలంలోని కలిచెర్లకు చెందిన పలువురు శుక్రవారం రాజంపేటపార్లమెంట్ నియోజకవర్గం ఎంపిఅభ్యర్థి మాజిముఖ్యమంత్రి నల్లారికిరణ్ కుమార్‌రెడ్డి సమక్షంలో కలిచెర్ల,కోటకాడపల్లె, గుర్రంవాండ్లపల్లెతాటిమాకులపల్లెకు చెందిన ప్రభాకర్‌రెడ్డి ,జయరాం,నాగమునిరెడ్డి,ప్రకాష్‌రెడ్డి ,రామక్రిష్ణారెడ్డి తదితరులు బిజేపిపార్టీలో చేరారు.వారికిపార్టీ కండువాకప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూమండలంలో కూటమికిప్రచారం,ఓటింగ్ విషయాలపై చర్చించారు. వైసీపిఅరాచకాలపై ప్రజలుచాలా విసిగిపోయి ఉన్నారని కూటమికేప్రధాన్యఅధికంగా ప్రజల్లోఉందన్నారు. ఈప్రభుత్వంలో అరాచకాలు,దౌర్జన్యాలు దోపిడిలు,భూకబ్జాలు అధికంగా ఉన్నాయికాని అభివృద్ధి సూన్యమని అన్నారు.ఈఅయిదు సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అప్పులపాలుచేశారన్నారు.మళ్ళీఅధికారంఇస్తే,ఉన్నభూములు,ఆస్తులులాక్కొని అడుక్కుతినేటట్లు చేస్తారన్నారు.టిడిపిజనసేన మానిపిస్టో సూపర్‌సిక్స్ పథకాలుప్రజలను ఆకట్టుకున్నాయని అన్నారు.పార్టీలోచేరడానికి పలుకుంటుంబాలు ఆసక్తిచూపుతున్నా రన్నారు.వచ్చేఎన్నికల్లో విజయం మనదేనని ధీమావ్యక్తంచేశారు.

## అవ్వాతాతలకు ఇబ్బందులుకు గురిచేస్తుంది వైసీపిప్రభుత్వమే

పెద్దమండ్యం మే 3 ప్రభాతవార్త
సచివాలయ సిబ్బందిచే అవ్వాతాతలకు పెంక్షన్లు ఇంటివద్దకే అందించేవెసులుబాటున్నా అలాచేయకుండా వారిఖాతాలకు వేయాల్సినఅవసరంఏముందని టిడిపిమాజిమండల కన్వీనర్ సిద్దవరంప్రసాద్‌ప్రశ్నించారు.గతఏప్రిల్‌నెల్లోసచివాలయంలో ,ఇంటికివెళ్ళిమరీ పంపిణీచేశారు.అదేమేనెల్లో ఎందుకు పంపిణీచేయకుండా బ్యాంకు ఖాతాలకువేశారో ప్రజలు గమనించాలన్నారు.బ్యాంకు ఖాతాలకు వేస్తేడబ్బులు తీసుకోవడంకష్టతరంఅవుతుంది.దీనికికారణంగా ప్రతిపక్షంపార్టీలైన.టిడిపి,జనసేనపార్టీలు పెంక్షన్ఇవ్వకుండా అడ్డుకుంటాయని చెప్పిసానుభూతి పొందాలన్నదిజగన్ ఎత్తుగడ.ఇలాంటి జిత్తులమారి నక్కవినయాలను గ్రహించలేనిస్థితిలో ఎవ్వరూలేరని ఇవిఅన్నీప్రజలు గమనిస్తున్నారన్నారు. అవ్వాతాతలన్న కనికరంలేకుండా బ్యాంకులవద్ద ఎర్రటిఎండకు పడిగాపులకు గురిచేసి వారిమరణాలకు కారణంఅవుతున్నది జగన్‌సర్కారే నన్నారు.ఒక్కఛాను స అని అధికారంలోకివచ్చి అభివృద్ధి చేయకపోగా రాష్ట్రాన్నిఅప్పులపాలుచేసి అభివృద్ధిలో 20సంవత్సరాలు వెనక్కి నెట్టారని అన్నారు.మీకుమళ్ళీ ఓటువేస్తే రాష్ట్రంవదలి అడుక్కుతినాల్సిందే నని అన్నారు.ఈసారివిజయం వందశాతం కూటమిదేనని జయచంద్రారెడ్డికితిరుగులేదన్నారు.

## రాజకీయ నాయకులతో డీఎస్పీ సమావేశం

ప్రొద్దుటూరు క్రైం, మే 3, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు రూరల్ పిఎస్ ఆవరణలో శుక్రవారం అన్ని రాజకీయ పార్టీ నాయకులతో ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా ఏ పార్టీ నాయకులు రెచ్చగొట్టే ధోరణిలో వ్యవహరించకూడదంటూ సూచనలు చేశారు. ఎన్నికల నిబంధనలు ఎవరు ఉల్లంఘించినా చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రమణారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల కవాతు



ప్రొద్దుటూరు క్రైం, మే 3, ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ కృష్ణారావు, సబ్ డివిజనల్ డీఎస్పీ మురళీధర్, వన్‌టౌన్ సీఐ శ్రీకాంత్ మరియు ఎస్సై మంజునాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఈశ్వర్‌రెడ్డినగర్, పెన్నానగర్, హైదర్‌ఖాన్ వీధి, కేహెచ్ఎం స్ట్రీట్, బీజీఆర్ ఏరియాలలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనలు పోగొట్టి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బృందా వృద్ధాశ్రమాన్ని తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జీ

కడప లీగల్, మే 3, ప్రభాతవార్త: నగరంలోని ఆజాద్‌నగర్‌లో గల బృందా వృద్ధాశ్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ శుక్రవారం తనిఖీ చేసి అనంతరం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ల హక్కులు మరియు వారి హక్కులను పరిరక్షించడం, తల్లిదండ్రులు మరియు వయోవృద్దుల పోషణ సంక్షేమ చట్టం 2007 మరియు ఏపీ తల్లిదండ్రుల వయోవృద్దుల పోషణ నియమావళి 2011ను వివరించారు. న్యాయ సహాయం కోసం టోల్ ఫ్రీ నంబరు 15100, 14567 సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బృందా వృదాశ్రమం నిర్వాహకులు బాల సుబ్బయ్య, ఎన్జీవోలు, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి

ప్రొద్దుటూరు క్రైం, మే 3, ప్రభాతవార్త:



ఎర్రగుంట్ల మండలం పోట్లగుత్తి గ్రామానికి చెందిన చింతకకుంట వెంకట సుబ్బ నాయుడు(59) జూదం వ్యసనానికి బానిసై బాకీలు ఎక్కువై గురువారం రాత్రి రెండు గంటల సమయంలో తన సొంత ట్రాక్టరు తీసుకొని స్టార్ట్ చేసి కదులుతున్న సమయంలో తల ట్రాక్టర్ టైరు కింద పెట్టి మృతి చెందాడు. మృతునికి భార్య ఏడు సంవత్సరాల క్రితం ప్రమాదంలో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. ఎర్రగుంట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చంద్రబాబు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న ముంబై ఏజాజ్‌ఖాన్



చిన్నమండెం, మే 3(ప్రభాతవార్త):
సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయచోటి నియోజకవర్గంలో ప్రజాగళం సభలో పాల్గొనడానికి విచ్చేసిన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సమక్షంలో రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో చిన్నమండెం మండలానికి చెందిన ముంబై ఏజాజ్‌ఖాన్ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఏజాజ్‌ఖాన్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేసిన ప్రభుత్వం గత టీడీపీ ప్రభుత్వమేనని తెలిపారు. హజ్ యాత్రలు, దుల్హన్ పథకం, రంజాన్‌తోఫా వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు విదేశీ విద్యతో మైనార్టీ విద్యార్థులకు ఉన్నత స్థానం కల్పించారన్నారు. ఇలా ఆర్థికంగానే కాకుండా రాజకీయంగా టీడీపీ పార్టీ మైనార్టీలకు పెద్ద పీట వేసిందన్నారు కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముస్లిం మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయన్నారు.

## ఫ్యాక్షన్ గ్రామాల పోలింగ్ బూతులను పరిశీలించిన ఎస్ఈబి అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ
### ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోండి



ముద్దనూరు, మే 03, ప్రభాతవార్త:
జిల్లా ఎస్పీ సిద్దార్ధ్ కౌశల్ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన రాజు గురువాయపల్లె, వేల్పుచర్ల గ్రామాలను ఎస్ఈబి అడిషనల్ ఎస్పీ వెంకట్రాముడు,
జమ్మలమడుగు డీఎస్పీ యశ్వంత్ స్థానిక సీఐ దస్తగిరితో కలిసి పోలింగ్ కేంద్రాలను క్షున్నంగా పరిశీలించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలాజిల్లా యంత్రాంగం పనిచేస్తుందని, ఎటువంటి అపోహాలకు పోకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ట్రైనీ డీఎస్పీ శ్రీకాంత్, స్థానిక సీఐ దస్తగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



ప్రొద్దుటూరు క్రైం, మే 3, ప్రభాతవార్త: రామేశ్వరం ఇసుకదిన్నెలకు చెందిన రమణ పని నిమిత్తం తన స్కూటీలో వెళ్తూ శుక్రవారం కళ్లు తిరిగి రోడ్డుపై పడి లారీ కిందకు వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఘటన మైదుకూరు రోడ్డులోని లింగాపురం వద్ద చోటు చేసుకుంది.

# వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేరుస్తాం

కడప వైద్యవిభాగం, మే 3, ప్రభాతవార్త:
కడప ఏడురోడ్ల సర్కిల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సభను ఉద్దేశించి మాట్లాడుతూ వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని అన్ని విధాలా న్యాయం చేస్తామని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. చేతివృత్తుల వారికి ప్రమాదంలో మరణించిన భవన కార్మికులకు రూ.5లక్షలు నుంచి రూ.10లక్షలు వరకు ఉచిత బీమాను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. రాబోయే కాలంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తేఅన్నికులాలవారినిఆదుకుంటామనిచంద్రబాబునాయుడు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జానకీరాం, చంద్రగిరి నారాయణ, ప్రకాష్‌నగర్ వెంకటరమణ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి తేదేపా తీర్థం పుచ్చుకున్న కౌన్సిలర్ చింతకుంట సరితారెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, మే 03, ప్రభాతవార్త:
17వ వార్డు కౌన్సిలర్ చింతకుంట సరితారెడ్డి, ఆమె భర్త చింతకుంట జయలింగారెడ్డి వారి అనుచరులతో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి సమక్షంలోశుక్రవారం వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సంధర్భంగా వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ మొదటి నుండి రాజకీయాల్లో మంచి పేరు సంపాదించుకున్న 17వ వార్డు కౌన్సిలర్ చింతకుంట సరితారెడ్డి, ఆమె భర్తచింతకుంట జయలింగారెడ్డి టీడీపీలో చేరడం ఆనందకరమన్నారు. వీరి చేరికతో 17వ వార్డులో టిడిపి బలం రెట్టిపైందన్నారు. 17వ వార్డు కౌన్సిలర్ చింతకుంట సరితారెడ్డి, ఆమె భర్త చింతకుట జయలింగారెడ్డి మాట్లాడుతూప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్లు ఆసం రఘురామిరెడ్డి, వీఎస్ ముక్తియార్, మున్సిపల్ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్‌రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



కడప కార్పొరేషన్, మే 3, ప్రభాతవార్త: విద్యార్థులకు, పేదలకు, అనాథలకు, అభాగ్యులకు అన్నదానం చేయడం పుణ్యకార్యం వంటిదని బీఎన్ఆర్‌ఫౌండేషన్‌నిర్వాహకులుబీచు నరేష్‌కుమార్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. మా తండ్రి స్వర్గీయ బబీచు నాగేశ్వర్‌రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా బీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కడపలోని ప్రేమాలయ నిరాశ్రయుల వసతి గృహం, ఆధరణ నిరాశ్రయుల వసతి గృహం, ఇందిరానగర్‌లోని పద్మావతి వెంకటేశ్వర ఓల్డేజ్ హోం, జేఎస్ఓఎస్ పిల్లల అనాథ శరణాలయం, ఎద్దుల పెద్ద శేషమ్మ అనాథాశ్రమం, అమ్మఒడి ఆనంద నిలయం, ఆజాద్‌నగర్‌లోని బృందా వృద్దాశ్రమంలోని వృద్దులు, పిల్లలకు, అనాథలకు అన్నదానం నిర్వహించారు. అలాగే పలు కూడళ్లలో ఆధరణ లేని నిరుపేదలకు, వికలాంగులకు, అన్నదానం చేశారు.

## జయహో బీసీ కార్యక్రమం



కమలాపురం, మే 3, ప్రభాతవార్త: తెదేపా ఆవిర్భావం నుంచి బీసీ అంటే తెదేపా అని తెదేపా అంటే బీసీలని బీసీలకు రిజర్వేషన్లు కానీ, సంక్షేమ పథకాలు కానీ రాజకీయాలలో రిజర్వేషన్లు కానీ సబ్సిడీ లోన్లు కానీ విదేశీ ఉన్నత విద్యకు సబ్సిడీ కానీ, అమ్మాయి పెళ్లిళ్లకు పెళ్లి కానుక, కుల వృత్తులకు సబ్సిడీ లోన్లు, బీసీ కార్పొరేషన్ తదితర లోన్లతో బీసీలను అన్ని విధాలా ఆదుకున్నది ఒక్క తెదేపా అని బీసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గ పరిశీలకులు మనోహర్ నాయుడు, కమలాపురం మండల తెదేపా అధ్యక్షులు రాఘవరెడ్డి, బీసీ జిల్లా నాయకుడు కొప్పోలు శంకర్ యాదవ్, గండి నారాయణ, నియోజకవర్గ బీసీ నాయకుడు దాది రామయ్య, మైనార్టీ నాయకులు రెడ్డి కరీం, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలపై
# అప్రమత్తంగా ఉండాలి
### - విద్యుత్‌చౌర్యం అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలి - ఎస్ఈ రమణ

కొండాపురం, ప్రభాతవార్త ః విద్యుత్ సిబ్బంది అందరూ విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీరు రమణ అన్నారు. కొండాపురం మండలంలోని కొండాపురం, పొట్టిపాడు ప్రాంతాల్లో 33/11కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్లు, కొండాపురంలోని ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లను క్షేత్రస్థాయిలో ఆయన స్వయంగా తిరిగి పరిశీలించి సిబ్బందికి తగు సలహాలు, సూచనలు అందించారు. అనంతరం కొండాపురంలోని సబ్‌స్టేషన్‌లో సిబ్బందితో సమావేశమయ్యారు. ఒక్క యూనిట్ విద్యుత్ కూడా వృథా కాకుండా సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాలని, వాలిపోయిన స్తంభాలను సరిచేయాలని తెలిపారు. తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను గుర్తించి ఎత్తులో ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ బకాయిల వసూళ్లలో రాజీ పడవద్దని, విద్యుత్ బకాయిలు వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఎప్పటికప్పుడు వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కొండాపురం మండలంలోని పలువురు రైతులు ఆయనను కలిసి వ్యవసాయానికి పగటిపూట కాకుండా తెల్లవారుజామున విద్యుత్ సరఫరా చేయాలని కోరగా జూన్ మాసం నుండి ఇచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఈఈ శ్రీనివాసులురెడ్డి, డీఈఈ రాజగోపాల్, ఏఈ ఓబులేసులు పాల్గొన్నారు.

## 60కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక

బద్వేలు , మే 3 ప్రభాతవార్త :
కలసపాడు మండలంలోని చింతలపల్లి గ్రామంలో శుక్రవారం మాజీ మండలాద్యక్షురాలు వావిళ్ల మీనాకుమారి మరియు రమణయ్యతో పాటు 60 కుటుంబాలు వైస్సార్‌సీపీని వీడి టీడీపీలో చేరాయి. బద్వేలుమాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ సాధన కారి రంతు ఆధ్వర్యంలో ఈ చేరిక జరిగింది. ఈ సందర్భంగా వారినీ టీడీపీమాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోకు ఆకర్షితులైతాము ఈ పార్టీలో చేరినట్లు ఆయా కుటుంబాల వారు

## జగన్ పాలనలో ఆర్యవైశ్యులకు పెద్దపీట
### - కార్పొరేటర్ సూర్యనారాయణ




కడప కార్పొరేషన్, మే 3, ప్రభాతవార్త:
శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా చేస్తామని తెదేపా తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచడం ఏమిటని కార్పొరేటర్ సూర్యనారాయణ, ఆర్యవైశ్య నాయకులు పుల్లయ్యలు ప్రశ్నించారు. అమ్మవారి ఆత్మార్పణ జరపడానికి మీరు ఎవరిని, ఆర్యవైశ్యులు వైభవోపేతంగా జరుపుకుంటారని తెలిపారు. శుక్రవారం కడప కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వాసవీ అమ్మవారి దేవాలయాలు గతంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో ఉండేవని గుర్తు చేశారు. అయితే దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వాసవి అమ్మవారి దేవాలయాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధి నుంచి తప్పించడం జరిగిందన్నారు. మళ్లీ ఎండోమెంట్ పరిధిలోకి వాసవి దేవాలయాలను తేవడానికి టీడీపీ ప్రయత్నిస్తుందని విమర్శించారు. అలాగే ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు ఇచ్చామని, ఆర్యవైశ్య పేదలకు రుణాలు కూడా ఇచ్చామని ఆర్యవైశ్య పేదలకు రుణాలు కూడా ఇచ్చామని టీడీపీ నాయకులు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం జగన్ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ఆర్యవైశ్యుల పేదలకు అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, ఇళ్ల పట్టాలు వృద్దులకు పెన్షన్లు వంటి పథకాలు ఇచ్చారని కొనియాడారు. ఆర్యవైశ్యులకు మంత్రి పదవితో పాటుగా ఇతర నామినేటెడ్ పోస్టులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. నెల్లూరుకు పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మార్చిన ఘనత సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఆర్యవైశ్యులకు చంద్రబాబునాయుడు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఆర్యశైశ్యులు టీడీపీ వెంట ఉన్నారని కొంత మంది అబద్దాలు ప్రచారం చేస్తున్నారని అటువంటివి నమ్మవద్దని ఆర్యవైశ్యులు జగన్ వెంటే ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు వంకదారి రాము, కొత్త సంపత్, తేజ, కల్వ సతీష్, గోపాల్, భవనాసి కృష్ణారావు, వల్లూరు రమేష్, గురువయ్య పాల్గొన్నారు.

**ఇంటిపేరు మరియు పేరు మార్పు**

షేక్ సైదా బి (పాత పేరు) భర్త దండు అబ్దుల్ వాహబ్ (లేట్) ఇంటి నెం: 1/30 బాగంపల్లి (విలేజ్ మరియు పోస్ట్), టి.సుండుపల్లి (మం), అన్నమయ్య జిల్లా, ఏ.పీ , ప్రభుత్వం వారు జారీ చేసిన ఆధారు అనుసరించి నా పేరు దండు సైదు బి గా మార్చుకో బడినది గమనించగలరు

## వరద ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన బీసీ నాయకులు



ప్రొద్దుటూరు అర్బన్, మే 03, ప్రభాతవార్త:
ప్రొద్దుటూరు అభివృద్ధి కోసమే టిడిపిలో చేరామని 32వార్డులో నాయకుడు నెయ్యి శేఖర్, బత్తల రాజశేఖర్ యాదవ్ తెలిపారు. శుక్రవారం వారు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థినంద్యాల వరదరాజుల రెడ్డి సమక్షంలో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరిన బత్తల రాజశేఖర్ యాదవ్, శివశంకర్, మురళీ, గోవర్ధన్, జగన్, శివ, విష్ణు, అనిల్, నాగరాజు, శ్రీను, బాబయ్య తదితరులు చేరారు. వారందరికి
టిడిపి కండువాలు వేసిన వరదరాజుల రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేస్తామని వివరించారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థినంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో తెలుగుదేశం పార్టీలో చేరికలు తమ విజయం సులభతరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు, మాజీ మున్సిపల్‌చైర్మెన్ వీఎస్ ముక్తియార్, కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ తేదేపా పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, నాయకులు బద్వేలి శ్రీనివాసుల రెడ్డి, బద్వేలి రవీంద్రారెడ్డి, బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్, నల్లబోతుల నాగరాజు, మాజీ కౌన్సిలర్లు సీతారామిరెడ్డి, అమీర్, ఖలీల్, జనసేన జీలాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొండాపురం, ప్రభాతవార్త : కొండాపురం మండలంలోని తాళ్లప్రొద్దుటూరు పోలీసుస్టేషన్ పరిధిలోని కడప–తాడిపత్రి జాతీయ రహదారిపై వెంటాపురం సాయిబాబా ఆలయం వద్ద స్కూటరు–కారు ఢీకొని కె.శివశంకర్ అనే వ్యక్తి మృతిచెందారు. తాళ్లప్రొద్దుటూరు ఎస్సై వివరాల మేరకు ముద్దనూరు మండలం ఉమ్మారెడ్డిపల్లె గ్రామానికి చెందిన కె.శివశంకర్ తాడిపత్రిలో స్థిరపడి తన భార్యతో కలిసి బ్యాంకు పనిమీద ముద్దనూరుకు వెళ్తుండగా ముద్దనూరు వైపు నుండి వెళ్తున్న కారు వెంకటాపురం వద్ద ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. భార్యకు తీవ్ర గాయాలు కావడంతో అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం తన స్వగ్రామం ఉమ్మారెడ్డిపల్లెకు తీసుకువెళ్లారు. తాళ్లప్రొద్దుటూరు ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చంద్రబాబు సభకు అపూర్వ స్పందన- చెన్నంశెట్టి మురళీకృష్ణ

కడప వైద్యవిభాగం, మే 3, ప్రభాతవార్త:
చంద్రబాబునాయుడు ప్రజా గళం సభకు ప్రజల్లో అపూర్వ స్పందన వచ్చిందని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి చెన్నంశెట్టి మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం, సురేష్‌బాబు, అవినాష్‌రెడ్డిలు తెదేపా నాయకులపై తప్పుడు కేసులు పెట్టించారని ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే వారి ఇంటి ముందే ధర్నాలు చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎద్దుల శంకర్, నూనె బాలకృష్ణ, బీసీ నాయకుడు వీరయ్య, తెదేపా రాష్ట్ర కార్యదర్శి రాంప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మర ప్రచారంలో అమీర్‌బాబు

కడప వైద్యవిభాగం, మే 3, ప్రభాతవార్త:
మాధవిరెడ్డి, భూపేష్‌రెడ్డి గెలుపు కోసం తెదేపా మాజీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గురుతుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబునాయుడు మేనిఫెస్టో పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు.

## ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలి

### - రాజంపేట పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి

కలికిరి, మే 3, ప్రభాతవార్త:
పీలేరు నియోజకవర్గంలోని కలికిరి మండలంలో ఈనెల 8వ తేదీ బుధవారం జరగనున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినత పవన్ కల్యాణ్‌లు విచ్చేస్తున్నారని ఎన్నికల ప్రచార సభను ప్రజలు విజయవంతం చేయాలని రాష్ట్ర మాజీ సీఎం రాజంపేట పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని నగిరిపల్లెలో తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ మండలంలో జరగనున్న సభకు ప్రధాని మోదీ విచ్చేస్తున్నారని రాజంపేట పార్లమెంటు పరిధిలోని అన్ని మండలాల నుంచి మహిళలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ నాయకులు బీజేపీపై చేసే అసత్య ప్రచారాలు ముస్లిం మైనార్టీ సోదరులు నమ్మవద్దన్నారు. నల్లారి కుటుంబానికి ముస్లిం మైనార్టీ సోదరులకు అవినాభావ సంబంధాలున్నాయన్నారు. ముస్లిం మైనార్టీ సోదరులను నల్లారి కుటుంబం ఎప్పుడు అండదండగా ఉండి ఆదుకుంటుందన్నారు. జరగనున్న ఎన్నికల్లో తనను, తన అన్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిలను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గం జనసేన ఇన్‌ఛార్జి దినేష్, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పుట్టా వెంకటస్వామి యాదవ్



ఖాజీపేట, మే 03, ప్రభాతవార్త: రాబోవు సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకపోతే రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని ఇందుకోసం ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకుతెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కూనవారిపల్లె పంచాయతీ పిచ్చపాటిపల్లి గ్రామంలో ఐ టిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి, మామిళ్ల నాగసుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో తెలుగుదేశంనాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ముఖ్య అతిధులుగా హాజరైన పుట్టా వెంకటస్వామి యాదవ్, మండలటిడిపి అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థిపుట్టా సుధాకర్ యాదవ్, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేయవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు. అనంతరం చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారంనిర్వహించారు. ఈ కార్యక్ర మంలో గంగవరం ఆదినారాయణ రెడ్డి, మామిళ్ల కృష్ణారెడ్డి, దాసరి శ్రీనివాసులు, నంద్యాల సుబ్బయ్య, సరిటాల వీరయ్య, గోవింద్, సుబ్బ య్య, శంకర్‌రెడ్డి, బాల కొండారెడ్డి, వీరభద్రారెడ్డి, నాగేష్,కరెంట్ వెంకట య్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌తోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యం

### - మాజీ ఎమ్మెల్యేలు రమేష్‌రెడ్డి, మోహన్‌రెడ్డి



రామాపురం, మే 3, ప్రభాతవార్త: జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యేలు రమేష్‌కుమార్‌రెడ్డి, మోహన్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని చిట్లూరు పంచాయతీ ఏకిలపల్లెలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధితో ప్రజలు అన్ని విదాలా అభివృద్ధి చెందారన్నారు. సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ భవనాలనఉు ప్రతి గ్రామాల్లో దర్శనమిస్తాయన్నారు. ప్రతి ఒక్కరికి ఇంటివద్దకే పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా శ్రీకాంత్‌రెడ్డిని, ఎంపీగా మిథున్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ గడికోట జనార్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకటరమణ, సర్పంచ్ రామాంజులు, సింగిల్‌విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు మురళీధర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ఆదిరెడ్డి, నరేంద్రరెడ్డి, హరినాథ్‌రెడ్డి,చలమారెడ్డి, బసిరెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకటరామిరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన పాలకొండ దేవస్థానం చైర్మన్ దేసు సుబ్బారెడ్డి



కడప వైద్యవిభాగం, మే 3, ప్రభాతవార్త: ఎన్డీఏ మేనిఫెస్టోకు ఆకర్శితులైన పాలకొండ దేవస్థానం ఛైర్మన్ దేసు సుబ్బారెడ్డి శుక్రవారం తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, మాధవిరెడ్డిల సమక్షంలో తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కుసుమకుమారి, శివకొండారెడ్డి, నవనీశ్వర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాబోవు ఎన్నికల్లో కూటమికే పట్టం

### - పీఠాధిపతి స్వామినాధన్



కడప వైద్యవిభాగం, మే 3, ప్రభాతవార్త: రాబోయే ఎన్నికల్లో తెదేపాకే ప్రజలు పట్టం గట్టి ప్రభుత్వం ఏర్పాటు జరుగుతుందని దత్తాత్రేయ పీఠం పీఠాధిపతి స్వామినాథన్ తెలిపారు. కడప నగరంలో ఆయన పర్యటించిన సందర్భంగా వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డి అన్నింటిలో విఫలం చెందారన్నారు. ఎన్డీఏ కూటమి ద్వారా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మంచి ఫలితాలు లభిస్తాయన్నారు.

## 25 కుటుంబాలు తెదేపాలో చేరిక



పెండ్లిమర్రి, మే 3, ప్రభాతవార్త:
మండలంలోని కొత్తగంగిరెడ్డిపల్లె పంచాయతీలోని సోవలపల్లె గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో 25 కుటుంబాలు శుక్రవారం తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా వారికి పుత్తా నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. లచ్చయ్య గారి ఓబుల్‌రెడ్డి కుటుంబాన్ని తెదేపాలోకి పుత్తా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలు టీడీపీ పాలన కోసం చూస్తున్నారు

### - పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి భార్య శ్రీచైతన్యరెడ్డి



కమలాపురం, మే 3, ప్రభాతవార్త: ఎన్నికల ప్రచారంలో భాగంగా కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని 4, 12, 13 కౌన్సిలర్ల పరిధిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణచైతన్యరెడ్డి సతీమణి చైతన్యరెడ్డి కీ.శే జ్యోతిరెడ్డి సతీమణి శివమ్మలు పఉత్తా కుమార్తె దివ్యశ్రీ పుత్తా హరిత, శ్వేతలు అన్నారు. అనంతరం శ్రీచైతన్యరెడ్డి మాట్లాడుతూ ప్రజలు స్పష్టంగా మార్పు కోరుకుంటున్నారని తెదేపాకు ఓట్లు వేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పుత్తా కృష్ణచైన్యరెడ్డిని గెలిపించుకుంటామని ప్రజలు చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ , జనసేన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బద్వేలులో 50 కుటుంబాలు టీడీపీలో చేరిక



బద్వేలు , మే 3 ప్రభాతవార్త :
పట్టణంలోని శివానగర్‌లో 50 కుటుంబాల వారు శుక్రవారం వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. వీరిలో ఉంటానరసింహులతో పాటు మరికొంతమంది ఉన్నారు. వైసీపీ పాలనలో జరుగుతున్న అరాచకాలు వ్యతిరేకిస్తూ తాము పార్టీని వీడినట్లు ఆయన తెలిపారు. అలాగే చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోజనరంజకంగా ఉండడంతో పాటు గతంలోను చంద్రబాబు ఆలోచనా విధానంలో పాలన ఏ విధంగా సాగిందో గుర్తుచేసుకున్నారు. పార్టీలో చేరిన వారిని విజయమ్మ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో యువనేత రితేష్ తదితరులు ఉన్నారు.

## వేసవికాలంలో ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలి

### : 1వ వార్డు ఇన్‌చార్జి ఆవుల శ్రీనివాసులు

బద్వేలు అర్బన్, మే 3 ప్రభాతవార్త : గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎండల తీవ్రత అధికంగా ఉందని వేసవికాలంలోప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని 1వ వార్డు ఇన్‌చార్జి ఆవుల శ్రీనివాసులు, సాయిరాం దొడ్ల డైరీఅండ్ టీ స్టాల్ యజమాని పాపిశెట్టి వీరాంజనేయులు (అంజి) అన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని
శుక్రవారం మైదుకూరు రోడ్డు చలివేంద్రం వద్ద 1వ వార్డు కౌన్సిలర్ ఆవుల శివకుమారి, వార్డు ఇన్‌చార్జి శ్రీనివాసులుకుటుంబ సభ్యుల సహకారంతో పలువురికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని పాపిశెట్టి వీరాంజనేయులు , ముంతల సురేష్,కేవి.సుబ్బారావు చేతుల మీదుగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బద్వేలు పట్టణానికి వివిధ గ్రామాల నుంచివివిధ పనులపై వస్తున్న పాదాచారులను దృష్టిలో ఉంచుకుని ప్రతి రోజూ మజ్జిగ వితరణ కార్యక్రమం దాతల సహకారంతోనిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ సెక్రటరీ సుధాకర్, ట్రెజరర్ వినోద్‌కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



**FORMAT C-1**
**(For Candidate to publish in news papers, TV)**

**Declaration about Criminal Cases**
(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No : 536/2011 (public interest foundation and Ors Vs Union of India & Anr.)
Name and Address of the candidate : **RACHAMALLU SIVA PRASAD REDDY,** Door No.28/391, RAMESWARAM, PRODDATUR, YSR KADAPA DISTRICT, Pin code- 516 360 Andhra Pradesh
Name of the Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**
Name of the Election : **GENERAL ELECTION -2024.**
Name of the Constituency : **132 - PRODDATUR**

| SL. No | Pending Criminal Cases | | | Details about the cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of the Court | Case No. and Status of the cases | Section(s) of Acts Concerned and brief description of offence(s) | Name of the court & Date (s) of order (s) | Description of offences and punishment imposed |
| 1 | Spl. Court for the Trial of Criminal Cases relating to Elected M.Ps and M.L.As for the state of A.P., | CC No. 17/2020 for Trial | U/S 341, 188 of I.P.C., On 25-05-2018 the contesting candidate along with 27 of his followers held dharna by sitting on Korrapadu Road, near Old Bus-stand, Proddatur got demolishing old; bus-stand building and two municipal shops and construction of new buildings in the same place to start Anna Canteen thereby caused obstruction for the free flow of vehicular traffic and movement general public and thereby violated the prohibitory orders under Section 30 of A.P. Police Act. | Not Applicable | Not Applicable |
| 2 | 1st Addl. Judicial Magistrate of First Class, Proddatur. | FIR.No. 12/2024 Under Investigation | U/S 188 r/w 34 of I.P.C., On 05-04-2024 the contesting candidate with other persons conducted election campaign with sticker (bottu), Woman voters without prior permission from the Returning Officer, the Proddatur Assembly Constituency, violating model code of conduct of the General Election-2024. | Not Applicable | Not Applicable |
| 3 | 1st Addl. Judicial Magistrate of First Class, Proddatur. | Crime No. 15/2024 Under Investigation | u/s 353, 506 of I.P.C., On 11-01-2024 the contesting candidate went to S.E.B. Police Station raised hue and cries stating that wherein the C.I., and how dare he is to file a case against his person Pullaiah, who seized liquor bottles and obstructed legitimate duties of the complainant who as discharged his duties the accused abused in filthy language. | Not Applicable | Not Applicable |
| 4 | Crime No.84/2024 of 1st Addl. Judicial Magistrate of First Class, Proddatur. | Crime No.84/2024, Under Investigation. | u/s 448, 506 r/w 34 of I.P.C., On 19-02-2024 the contesting candidate along with his followers went to the house of the complainant as the part of campaign the coming elections and enter into her house, though the complainant reply her husband was not present in their house requested him to come later. But he trespass into the house and bolted the gate, the candidate warned her and her husband in the event of joining another party they may resign to YSRCP with high tone and returned with dire consequences. | Not Applicable | Not Applicable |
| 5 | 1st Addl. Judicial Magistrate of First Class, Proddatur. | Crime No. 109/2024. Under Investigation | U/S 188 of I.P.C., On 19.03.2024 at 38th election ward proddatur town in which the accused A1 Palla Suresh, A2 Palla Rama Devi, 38th ward Counsilor taken election camping with out obtaining prayer permission for the authorities and there by violated the model code conduct. On that Smt.K.Hymavathi, CDPO and Flying Team-1 proddatur urban larged return compliant on 20.03.2024. A1 and A2 were served notice U/s. 41A CRPC and on 28.03.2024. A3 Sri.Rachamallu Siva Prasad Reddy is the contesting MLA candidate also served U/s.41A CRPC. | Not Applicable | Not Applicable |

# జగనన్న నినాదంతో గర్జించిన చాకిబండ

- వీధులంతా జనం.. ఒక్కటైనా అభిమానం.. దారులన్నీ జన ఉప్పెనై.. జయహో జగన్ అంటూ గళమెత్తి
- చాకిబండ పురవీధులలో పూలజల్లుల మధ్య

ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి నిర్వహించిన ప్రచారానికి అడుగడుగునా జననీరాజనం

చిన్నమండెం, మే 3(ప్రభాతవార్త):

చిన్నమండెం మండలం చాకిబండ పురవీధులు అభిమానులు పూలజల్లులు అభిమానుల కేరింతల మధ్య ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి అభిమానులు, మహిళలు అడుగడుగునా ప్రతి ఇంటా నీరాజనం పలికారు. చాకిబండ పురవీధులలో శాసనమండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ జకియాఖానం, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి, జడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డి, మాజీ జడ్పీటీసీ కుటుంబసభ్యులు కంచంరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సాయిపీర్, మాజీ ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, షకీల్ తదితరులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి నిర్వహించిన ప్రచారానికి అడుగడుగునా జననీరాజనాలు లభించాయి. మహిళలు కర్పూర హారతులు పట్టారు. స్థానిక అభిమానులు, వారి దుకాణాలు, నివాసాల వద్ద దారిపొడవునా పూలదండలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. నేతలకు మైనార్టీ సోదరులు రక్షాబంధన్‌ను కట్టారు. నాలుగు రోడ్ల చావిడి వద్ద క్రేన్‌తో ఏర్పాటు చేసిన గజమాల చాకిబండ వాసుల అభిమానానికి నిదర్శనమైంది. చాకిబండలోని బస్టాండు రోడ్డు, చావిడికుంట, గుంతబజార్, బ్యాంకువీధి, మసీదువీధి, బండవీధి, ఆంజనేయస్వామి వీధులలో జనం ఇంటి ముంగిటకే వచ్చిన శ్రీకాంత్‌రెడ్డికి అభిమానాలతో స్వాగతాలు పలుకుతూ మీ విజయంలో ముందుంటామని వాఉ మాట ఇచ్చారు. శ్రీకాంత్‌రెడ్డిని అక్కున చేరుచకున్న ముస్లిం కుటుంబాలుః ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని చాకిబండలో ముస్లిం కుటుంబాలు అక్కున చేర్చుకున్నాయి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్ హయాంలోనే తమకు 4 శాతం రిజర్వేషనుల కల్పించడం జరిగిందని వారు శ్రీకాంత్‌రెడ్డి ఎదుట గుర్తు చేసుకున్నారు. నేడు సీఎం జగన్ మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని, ఉర్దూను



రెండో అధికార భాషగా గుర్తించారని, ప్రభుత్వ, నామినేటెడ్ పదవుల్లో ఊహించని విధంగా మైనార్టీలకు అగ్రతాంబూలం ఇచ్చారని, సబ్‌ప్లాన్ ఏర్పాటు, మౌజం, ఇమామ్ సంక్షేమానికి సీఎం జగన్ కృషి చేశారని, వైఎస్ కుటుంబానికి తాము అండగా ఉంటామని శ్రీకాంత్‌రెడ్డి ఎదుట మైనార్టీలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, వైసీపీ నాయకులు రంగారెడ్డి, బాబురెడ్డి, సర్పంచ్ జమీలాబేగం, ఎంపీటీసీ శ్రీరాములు, జేసీఎస్ మండల కన్వీనర్ చుక్కా అంజనప్ప, జిన్నా సేవా సంస్థ అధ్యక్షుడు జిన్నా షరీఫ్, వైసీపీ నాయకులు ఇర్ఫాన్, మహమ్మద్, నూర్, ఉమర్, శివ, నాగభూషణ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామాంజులురెడ్డి, చిన్ననాగిరెడ్డి, రెడ్డయ్య, చిన్నపరెడ్డి, శ్రీను బుడ్డ, వెంకటాద్రి, కృష్ణారెడ్డి, రామమోహన్‌రెడ్డి, దేవేంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ సలీం, షారుల్లా, సత్యం, చంద్ర, రెడ్డప్పరెడ్డి, శివారెడ్డి, గంగప్ప, కృష్ణ, బ్రహ్మానందం, రవి, గోపాల్, రమేష్, ఎంపీటీసీలు ఏజాస్‌ఆలీఖాన్, శ్యామ్‌చంద్ర, నరసయ్యస్వామి, రమణ, రమేష్, రెడ్డప్ప, గంగులయ్య, వెంకటప్పనాయుడు, సర్పంచులు లక్ష్మీరెడ్డి, ముసల్‌రెడ్డి, కళ్లు రమణ, దామోదర్, అఫ్రోజ్, లోకేశ్వరరెడ్డి, నజీర్‌అహమ్మద్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, కోఆప్షన్ గౌస్‌సాబ్, వైసీపీ నాయకులు జయశంకరరెడ్డి, జాబీద్, సజాదు, జహీర్, బురాన్‌ఖాన్, చంద్రారెడ్డి, మహేశ్వరరెడ్డి, దేవేందర్‌రెడ్డి, భూషణ్‌రెడ్డి, అజ్జు, తౌషిఫ్, భాస్కర్, వెంకీ, గురునాథ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకొంటున్న పండ్ల గజమాలలు

మదనపల్లె, మే 3 ప్రభాతవార్త :

ఎన్నికల ప్రచారాలకు ముఖ్య అతిధులుగా విచ్చేస్తున్న అధినాయకులకు ఆయా పార్టీ నేతలు వివిధ రకాల పండ్లతో అలంకరించిన గజమాలలతో స్వాగతిస్తున్నారు. గతంలో తమిళనాడులో ఈ తరహా గజమాలలతో నాయకులను స్వాగతించేవారు. అలాంటిది సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో మదనపల్లె నియోజకవర్గంలో అధికంగా పలు రకాల పండ్ల గజమాలలతో నాయకులను స్వాగతించడం జరుగుతోంది. ఇటీవల టెంకాయలు, అరటిపండ్లు, తాటిముంజులు, శీనాపండ్లు, పైనాపిల్ పండ్ల గజమాలలతో వైకాపా నాయకులు అధినాయకులను స్వాగతించడం జరుగుతోంది. ఈ స్వాగత తోరణాలు పలువురిని ఆకట్టుకొంటున్నాయి. శుక్రవారం రెడ్లసంఘం అధ్యక్షులు అనీల్‌కుమార్‌రెడ్డి, ఛైర్మెన్ తట్టి శ్రీనివాసులురెడ్డిలు పైనాఫిల్ పండ్ల గజమాలతో మంత్రి రామచంద్రారెడ్డిని స్వాగతించడం జరిగింది.



### టీడీపీ నుండి వైఎస్‌ఆర్‌సీపీలోకి చేరికలు

వేంపల్లె, , ప్రభాతవార్త ః వేంపల్లెలోని బిడాలమిట్టలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నుండి సుమారు 40 కుటుంబాలు ఉప సర్పంచి మునీర్ ఆధ్వర్యంలో శాసనమండలి డిప్యూటి ఛైర్మన్ ఎస్‌వి సతీష్‌రెడ్డి సమక్షంలో వైఎస్‌ఆర్‌సీపీలోకి చేరారు. ఫయాజ్, రియాజ్, బాబాజి, సమీర్, జహీర్, అల్తాఫ్, బర్కత్, అబ్దుల్ రెహమాన్, ఇస్మాయిల్‌తో పటు కుటుంబాలు ఉన్నాయి.



## టీడీపీ నాయకుల విస్తృత ప్రచారం

తంబళ్లపల్లె, మే 3, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం గంగిరెడ్డిపల్లెలో శుక్రవారం తెదేపా అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి, బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిల గెలుపు కోసం టీడీపీ నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. ఉదయం తుమ్మలపల్లి టీడీపీ అబ్జర్వర్ గురువారెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి బేరి శ్రీనివాసులు, యూనిట్ ఇన్‌ఛార్జి కాలా నారాయణల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలను వివరిస్తూ వైకాపా అరాచక, దౌర్జన్య పాలనకు స్వస్తి చెప్పాలని ప్రజలకు వివరించారు. తంబళ్లపల్లె నియోజవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే దాసరిపల్లి జయచంద్రారెడ్డి పాటు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వారి వెంట గంగిరెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు చాంద్‌బాషా, చంద్ర నాయుడు, శ్రీనివాస్ నాయుడు, మల్లికార్జున నాయుడు, శంకర్‌రెడ్డి, శ్రీనివాసులు, పురుషోత్తం నాయుడు, మన్సూర్ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమావేశం

## కోడూరు నియాజకవర్గం నాయకులకు కార్యకర్తలకు ముగ్గురు మొనగాళ్లు దిశ నిర్దేశం

రైల్వేకోడూరు అర్బన్,మే 03,ప్రభాతవార్త:

కోడూరు నియోజకవర్గం లోని విజయ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం సాయంత్రం ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమావేశం జరిగింది. ఇందులో భాగంగా విశ్వనాథ నాయుడు, ముక్కా రూపానందరెడ్డి, బత్యాల చెంగల్ రాయుడు మాట్లాడుతూ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ప్రతి పంచాయతీలోని నాయకులైనా, కార్యకర్తలైనా వారి పంచాయతీపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారి వారి పంచాయితీలో పూర్తి మెజార్టీ వారే చూసుకునేలా ఉండాలని తెలిపారు. ఎన్డీఏ కూటమి పార్టీలకు ఏ ఏ పంచాయతీలు పూర్తి మెజార్టీతో వస్తాయె వాటిపై 75 నుంచి 80% తగ్గకుండా మెజార్టీ సాధించాలని, నియోజవర్గంలో ఉన్న 110 ఎస్టి కాలనీలను, ఎస్సీ గ్రామాల మీద ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ వోట్లే ఎన్డీఏ కూటమికి దిశా నిర్దేశం చేస్తాయన్నారు. వారి వారి పంచాయతీలలో మెజార్టీ పర్సంటేజ్‌ను బట్టి జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో ఆ పంచాయతీ నాయకులకు పదవులు ఇస్తామని తెలియజేశారు. నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీలో, ప్రతి ఓటు మనకు కీలకమన్నారు. 20 సంవత్సరాల నుంచి ఎమ్మెల్యేగా పనిచేసిన అతని పేరు ఉచ్చరించడానికి కూడా నాకు నచ్చడం లేదని, ఈ కోడూరు నియోజకవర్గంలో ఒక రూపాయి కూడా ఎంపీ, ఎమ్మెల్యే పనులు చేయలేదని, ఎలక్షన్ దగ్గర పడటంతో ఎక్కడ చూసినా శంకుస్థాపనలతో కోడూరు దద్దరిల్లిందని, పనులు చేయని ఇరిగేషన్ పనులన్నింటికీ బిల్లులు పెటుతున్నారని తెలిపారు. కిరణ్ కుమార్ రెడ్డి హయాంలోనే కొత్త చెరువు పనులు పూర్తి చేయడంలో చొరవుచూపారన్నారు దాదాపు 11 బ్రిడ్జిలు నియోజకవర్గంలోనే జరిగాయన్నారు. మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే వీరు ఇరువురు కోడూరు కి గాని రాజంపేటకు గాని చేసింది ఏమీ లేదని ఒక్క రూపాయి కూడా పని చేయకుండా ఎర్రచందనం, మద్యం కబ్జాలతో ఇసుక దందాలతో సెటిల్మెంట్లతో, డ్రగ్స్ ను ప్రోత్సహించడంతో వారి అరాచకాలు మితిమీరు పోయారన్నారు పవన్ కళ్యాణ్ మోడీ వీరి ఇరువురి అండదండలతో చంద్రబాబు సీఎం కావడం తధ్యమని తెగేసి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున



### వరద సమక్షంలో
### టిడిపి బిజెపి జనసేన కూటమి విస్తృత ప్రచారం



ప్రొద్దుటూరు, మే 03, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి సమక్షంలో టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థుల విజయానికి విస్తృతంగా ప్రచారం చేశారు. శుక్రవారం ప్రొద్దుటూరుమున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో వైసీపి కౌన్సిలర్ చింతకుంట సరితారెడ్డి, జయలింగారెడ్డిలు వరద సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సంధర్భంగా కండువాలు వేసి వారిని సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం17వ వార్డులో మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా భూపేష్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అదేవిధంగా తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. అలాగే సాయంత్రం బొజ్జవారిపల్లు, ఉప్పరపల్లి గ్రామాలలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రచారం నిర్వహించారు. టిడిపియువ నాయకుడు నంద్యాల కొండారెడ్డి స్థానిక 16వ వార్డులో టిడిపి నాయకులు బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థుల విజయానికి విస్తృతంగా ప్రచారం చేశారు.

### టీడీపీ అభ్యర్థి మాధవిరెడ్డిపై కేసు

కడప క్రైం, మే 3, ప్రభాతవార్త:

మాజీ మంత్రి వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ టీడీపీ కడప అసెంబ్లీ అభ్యర్థి ఆర్.మాధవిరెడ్డి సోషల్ మీడియాలో వీడియోను విడుదల చేశారు. ఈ సంఘటనపై డిప్యూటీ చీఫ్ ఇంజినీరు, సెక్టార్-8 బృందం అధికారి వెంకటాచలం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) నిబంధనల ఉల్లంఘన కింద కడప వన్‌టౌన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కడప వన్‌టౌన్ ఎస్సై రంగస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### వడదెబ్బతో ఇరువురు వృద్ధుల మృతి

బద్వేలు అర్బన్, మే 3 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు అమ్మవారిశాల వీధిలో నివాసం యుండేవల్లకొండు రామయ్య (73) వృద్ధుడు శుక్రవారం పెన్షన్ కోసం మీసేవ వద్దకు వెళ్లారు. అక్కడ బ్యాంకుకు ఆధార్ కార్డులింకు కాలేదని తిరిగి ఇంటికి చేరుకున్న రామయ్య అనే వృద్ధుడు వడదెబ్బ కారణంగా మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. అలాగే సురేంద్రనగర్‌కు చెందిన నాగిపోగు యల్లమ్మ అనే వృద్ధురాలుపెన్షన్ కోసం తిరిగి ఇంటికి వచ్చి మృతి చెందినట్లు సమాచారం. రోజురోజుకు పెరుగుతున్న అధిక ఎండల కారణంగావయసు మీరిన వృద్ధులు వడదెబ్బకు గురై మృత్యువాత పడుతున్నారు.

### కాన్‌స్టాన్‌టైన్‌కు ఘన నివాళులు

బద్వేలు అర్బన్, మె 3 ప్రభాతవార్త : దళిత ఉద్యమ నేత కాన్‌స్టాన్‌టైన్ 16వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఆయా ప్రజా సంఘాల నాయకులు ఘన నివాళులర్పించారు. పట్టణంలోని ఆర్‌సీఎం పాఠశాలలో దళిత నాయకులు ఓ.ఎస్‌వి. ప్రసాద్ అధ్యక్షత కార్యక్రమానికి

దళిత నాయకులు , సంఘమిత్ర సొసైటీ అధ్యక్షులు పెంచలయ్య, పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితి రాష్ట్ర ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్యలు మాట్లాడుతూ బద్వేలు ప్రాంతంలో దళితులఅభివృద్ధికి కృషిచేసిన గొప్పవ్యక్తి కాన్‌స్టాన్‌టైన్ అని కొనియాడారు. జిల్లాలో హరిజన గ్రామాభ్యుదయ సమితినిస్థాపించడంతో పాటు నియోజకవర్గంలో వయోజన విద్యాకేంద్రాలు మరియు పొదుపు సంఘాలుఏర్పాటు చేశారన్నారు. అలాగే అట్లూరు ముంపువాసులకు 2 వేల కుటుంబాల దళితులందరినీ ఒకచోట చేర్చి వారికి ఇళ్లు నిర్మించి ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలోదళితులపై ఎక్కడ దాడులు జరిగిన వారికి అండగా నలిచి సహాయ సహకారాలు అందించేవారన్నారు. ఈకార్యక్రమంలో గురుమూర్తి, ముస్లింమైనార్టీ నాయకులు అన్వర్‌బాష, తలారి రత్నం, దళిత నాయకులు ప్రతాప్, మురళి, డేవిడ్, ఎన్‌జీవో ఆనందరావు, సైమన్ మహిళా సంఘాల నాయకులరాలుచెవురమ్మ, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.




## బహిరంగ ప్రకటన

నా కక్షిదారు అయిన చీఫ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా మెయిన్ బ్రాంచ్, తిరుపతి వారి ఉత్తర్వులు మేరకు యావన్మందికి తెలియజేయడమేమనగా !సిరిగిరి కృష్ణ హరీష్ గారికి చెందిన దిగువ కనపరిచినటువంటి షెడ్యూల్ దాఖల ఆస్తికి సంబంధించినటువంటి లింకు డాక్యుమెంట్ నెం. 6075/1998 of 07/12/1998 మరియు డాక్యుమెంట్ నెం 5693/1983 Dt : 22/11/1983, అప్సర సర్కిల్ వద్ద, కడప నందు తేదీ 12/03/2024 వ తేదీన పోయినవి. కనుక పై తెలిపిన ఒరిజినల్ డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల సదరు డాక్యుమెంట్లు పై తెలిపిన బ్యాంకు మేనేజర్ గారికి అందజేయవలెను. పై తెలిపిన సిరిగిరి కృష్ణ హరీష్ గారు క్రింద తెలిపినటువంటి షెడ్యూల్ ఆస్తికి పై తెలిపిన బ్యాంకు నందు మార్ట్ గేజ్ చేయాలని ఉన్నారు. కనుక షెడ్యూల్ ఆస్తిపై ఎవరికైనను ఆక్షేపణలున్న యెడల పై తెలిపిన బ్యాంకు మేనేజర్ గారికి ఈ తేదీ నుండి వారం రోజులలోగా తెలుపవలెను. షెడ్యూల్ కడప డి, కడప అర్బన్ సబ్ డి, కడప మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన, పుట్లంపల్లి ఇలాకా, మున్సిపల్ కార్పొరేషన్ వార్డ్ నెంబర్ 83రుకు చేరిన పుట్లంపల్లి ఏరియాలో, జి ఎల్ కే రెడ్డి కాలనీలోని జాగా అనగా పుట్లంపల్లి గ్రామం పొలంలోని జాగాకు నెంబర్ వారి వివరం :-సర్కారు పుంజి డి. నెం.3రుగా ఉండి అసిస్టెంట్ సిటీ ప్లానర్, మున్సిపల్ కార్పొరేషన్ కడప వారు ఇచ్చిన ఎండార్స్మెంట్ Roc No.08/21013007/WPRS/2024, తేదీ : 25.04.2024 ప్రకారం రాబడినటువంటి సర్కారు పుంజి డి. నెం 3/1. రు య 9.56 సెంట్లు పైకి మ 1.00 సెంట్లు ఈ పైకి ప్లాట్ నెం.135 రు య 0.05 సెంట్లు లేక 0.020 హెక్టార్లు గల జాగాకు హద్దులు

తూర్పు : రోడ్డు
పడమర : ప్లాట్ నెం. 118 రు గల జాగా
ఉత్తరం : ప్లాట్ నెం.134 రు గల జాగా
దక్షిణం : ప్లాట్ నెం. 136 రు గల జాగా
ఈలోగా : తూర్పు – పడమర : ఇరువైపులా 100 లింకులు లేక 20.12 మీటర్లు.
ఉత్తరం – దక్షిణం – ఇరువైపులా 50 లింకులు లేక 10.06 మీటర్లు.

కొలతలు గల అక్షరాల ఐదు సెంట్లు లేక 242 చ. గజములు గల జాగా. ఈ జాగాకు తూర్పు దిశన ఉండు రోడ్డు గుండా రాకపోకలు జరుపుకొను రస్తా హక్కుతో సహా మరియు ఈ ఆస్తికి సంబంధించిన యావత్తు ఈజుమెంటు హక్కులతో సహా సెటిల్మెంటు..

పి. శ్రీకాంత్ రెడ్డి,న్యాయవాది,
డి. నెం. 1/435-2-2, రాజేర్ పార్కుకు ఎదురుగా,మారుతీ నగర్,కడప,
సెల్ నెం. 9440074324


### ఈవీఎంల పనితీరు పై స్పష్టమైన అవగాహన అవసరం
### నిష్పక్షపాతంగా ఎన్నికల విధులను నిర్వహించాలి
## రాజంపేట రిటర్నింగ్ అధికారి మోహన్ రావు



రాజంపేట అర్బన్ మే 3 ప్రభాతవార్తఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహించాలంటే ఈవీఎంల పనితీరుపై ప్రిసైడింగ్ అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలని రాజంపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మోహన్రావు అన్నారు. శుక్రవారం అన్నమయ్య బీఈడీ కళాశాలలో పిఓ, ఎపిఓ, సెక్టార్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి, ఎన్నికల విధులలో ఈవిఎం ,వివి పాడ్ ,కంట్రోల్ యూనిట్, పనితీరుపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. పూర్తిగా అవగాహన కల్పించి, వారి ద్వారా ఈవీఎంల కమిషన్ చేయడమైనదన్నారు. అదేవిధంగా రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు కళాశాలలో పిఓలకు, ఏపీవోలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్నికల విధులు పై పలు సూచనలు చేశారు. ఎన్నికల సిబ్బంది అందరూ కూడా అప్రమత్తతో ఎన్నికల విధులు నిర్వహించి , మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

### దిగ్విజయంగా ముగిసిన కేజీసెట్-2కే24

కడప , ప్రభాతవార్త:

కే.ఎస్.ఆర్.ఎం ఇంజినీరింగ్ కళాశాల మరియు కే.ఎల్.ఎం.మహిళా ఇంజినీరింగ్ కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్ ఉత్తీర్ణులై, ఇంజినీరింగ్ చేయాలనే విధ్యార్థులకు కేజీసెట్-2కే 24 దిగ్విజయంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా ఉదయం మరియు మధ్యాహ్నం రెండు విడతలలో నిర్వహించిన ఈ పరీక్షకు రాయలసీమలోని వివిధ జిల్లాల నుండి 3900 మంది హాజరు అయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్.మూర్తి గారు తెలిపారు. ఈ కేజీసెట్-2కే24 ఏపీ ఎంసెట్ తరహా లో నిర్వహించడం జరిగిందనీ, ఈ పరీక్ష రాయడం పట్ల విద్యార్థిని, విద్యార్థులకు త్వరలో జరగనున్న ఏ.పీ.ఎంసెట్ పరీక్ష ప్రశ్నలపై మంచి అవగాహన కలిగిందని కేజీసెట్2కే 24 నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలలో కల్పించిన వసతులు మరియు బోజన సదుపాయాలు చక్కగా ఏర్పాట్లు చేయటం పట్ల,వారు కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) గకి కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు. కళాశాలలో జరిగిన కేజిసెట్- 2కే 24 నిర్వహణలో కళాశాల కరస్పాండెంట్ ట్రెజరర్ శ్రీమతి కందుల రాజేశ్వరమ్మ గారు, వైస్ చైర్మన్ శ్రీ కందుల మదన్ మోహన్ రెడ్డి గారు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) గారు,ప్రిన్సిపల్ డాక్టర్ వీ.ఎస్.ఎస్. మూర్తి గారు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి నాగేశ్వర ప్రసాద్ గారు, కే.ఎల్.ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యం.వి.రత్నమ్మ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ పి ప్రేమ్ కుమార్ గారు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ విభాగం సీనియర్ ఆఫీసర్ శ్రీ ఆర్ నాగరాజు కేజిసెట్ 2కే24 కన్వీనర్,డీన్ ఆఫ్ అడ్మిషన్స్ శ్రీ టి. కిషోర్ కుమార్ , కజీసెట్-2కే 24 కార్య నిర్వాహక సిబ్బంది, టెక్నికల్ సిబ్బంది, అద్యాపక, అద్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



# నాణ్యత లేని రహదారి




- కోట్ల రూపాయలతోపనులు
- పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు
- దెబ్బతిన్న కల్వర్టుపైనే రహదారి
- పూడిపోతున్న డ్రైనేజీ కాలువలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

బద్వేలు, ప్రభాతవార్త :

కోట్ల రూపాయలతో రహదారులు వేసేటపుడు అధికారులు ఆలోచన చేయకుండా అనాలోచననిర్ణయాలతో పనులు చేసినా ఫలితం లేకుండాపోతోంది. కిలోమీటరు రోడ్డు వేసేటపుడు మధ్యలో ఉన్న కల్వర్టు అయియితేనేమిగుంతలు అయితేనేమి వాటిని పూడ్చి ఎలాంటి సమస్యలు లేకుండా పది కాలాల పాటు రోడ్డు వేయించాల్సిన బాధ్యతఅధికారులది అయితే కాంట్రాక్టర్ నాణ్యతతో రోడ్డువేయాలి. కానీ పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డు కాలువ గట్ట నుంచి కోటవీది, మిద్దెలవారిపాళెం, గూడెం, ఎత్తిరాజుపల్లెపల్లె , నక్కలగండి వరకు దాదాపు 10 కి.మీ.రోడ్డును వేస్తున్నారు. మున్సిపాలిటీపరిధిలో ఉన్నందున కాలువకట్ట నుంచి మిద్దెలవారిపాళెం వరకు కిలోమీటరుకు పైగా సీసీ రోడ్డు వేస్తున్నారు. అక్కడినుంచినక్కలగండి వరకు తారురోడ్డును ఏర్పాటుచేశారు. మొదటగా టెండర్లు వేసేటపుడే గుంతలు పూడ్చడం, కల్వర్టులు మరమ్మతులుచేపట్టడం, లేక కొత్త కల్వర్టులు కనపరిచిన తర్వాతనే టెండర్లు వేయాల్సి ఉంది. మన అధికారులు ఏవిధంగా నిబంధనలుపెట్టారో, కాంట్రాక్టర్లు ఏవిధంగా టెండర్లు వేశారో తెలియదు కాని, అర్థరహితంగా నాణ్యత లేకుండా రహదారులు వేయడంవలన కొద్ది కాలాల పాటే రహదారులు ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైందని చెప్పవచ్చు. కాలువగట్టు నుంచి వెడల్పు అయిన సీసీ రోడ్డు మిద్దెలవారిపాళెం వరకు వేశారు. ఈ మధ్యలో రెండు కల్వర్టులుఉండగా ఒక కల్వర్టును మున్సిపాలిటీ సహకారంతో కొంతమంది నాయకులు రోడ్డు వేయకముందే పూర్తిచేశారు. అయితే మిద్దెలవారిపాళెంకు వచ్చే సమయానికి కల్వర్టును మరమ్మతులు చేపట్టకుండా, కొత్త కల్వర్టు వేయకుండా సీసీ రోడ్డు వేశారు. గతంలోనేకల్వర్టు దెబ్బతినప్పటికీ మరమ్మతులు చేపట్టకుండా రోడ్డు వేయడంపై ప్రజలు మండిపడుతున్నారు. ముఖ్యంగా కల్వర్టు కుగిపోయి కింద అంతా మురికి చేరుకుని రాళ్లు, గుట్టలతో పేరుకుపోయి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా తయారైతే మున్సిపాలిటీఅదికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. మున్సిపాలిటీ పరిధిలో ఆర్అండ్‌బి అధికారులు రోడ్లు వేసేటపుడు మున్సిపల్ అధికారులు పర్యవేక్షించి రోడ్లు వేసేటపుడు మరమ్మతులపై దృష్టి పెట్టలేదు. కాంట్రాక్టర్ మాత్రం సీసీ రోడ్డు వేసుకుని వెళ్లిపోతేకల్వర్టు కింద ఉండే మట్టి ఎలా తీయాలి, డ్రైనేజీ ద్వారా మురికి ఎలా పోవాలనేదానిపై ఏ ఒక్కరూ ఆలోచించలేదు. కేవలంకాంట్రాక్టర్లు వారి స్వార్థం కోసం పనులుచేసుకుంటూ పోతే అధికారులు కమిషన్ల కోసం పర్యవేక్షణ గాలికొదిలేస్తే భవిష్యత్తులో ఇబ్బంది పడేది ప్రజలే కదా అని మండిపడుతున్నారు. ఈరోజు కోట్ల రూపాయలతో పనులు చేశారే గాని, అర్థరహితంగాపనులు వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఒక రోడ్డు వేస్తున్నారంటే మళ్లీ 10 సంవత్సరాల పాటు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేలా నిధులు విడుదల చేసి అధికారుల పర్యవేక్షణతో కాంట్రాక్టర్ ద్వారా రోడ్లు వేస్తుంటే ఇంత నిర్లక్ష్యంగా ఉంటే కల్వర్టు పూర్తిగా కుంగిపోయి పడిపోయినా, డ్రైనేజీలు పోకుండా పూర్తిగా రోడ్డుపై కి వచ్చినా ఎవరు బాధ్యత వహించాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇటు ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యం, అటు మున్సిపాలిటీ అధికారుల అలసత్వం ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వలన భవిష్యత్తులో జరిగే నష్టాన్ని ఎవరు పూర్తి చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు పూర్తి అయితే డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా లేకపోయే అవకాశం లేకపోలేదు. రోడ్డు వేస్తున్నా ఇంతవరకు ఆర్అండ్‌బి అధికారులు చుట్టపుచూపుగా వచ్చారు. తర్వాత ఏ ఒక్క అధికారి పరిశీలించిన పాపాన పోలేదు.